సాక్షి
చిత్తూరు
ఆదివారం । 29 । జూన్ । 2025



వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీ

గ్రామ సచివాలయాల్లోని వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీ ప్రక్రియ చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా 355 మంది హాజరయ్యారు. - 8లో



శ్రీసిటీలో అన్నమాచార్య సంకీర్తనలు

శ్రీసిటీ (సత్యవేడు) : శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో 'అన్నమయ్య పదామత వర్షణి' కార్యక్రమం సంగీత ప్రియులను అలరించింది. శ్రీసిటీ -శ్రీవాణి వేదిక కావడం తమకు గర్వకారణమని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి తెలిపారు.

శ్రీవారి దర్శనానికి 20 గంటలు

తిరుమల : తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూ కాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు నిండాయి. శుక్రవారం అర్ధరాత్రి వరకు 68,229 మంది స్వామి వారిని దర్శించుకోగా 30,559 మంది తలనీలాలు సమర్పించారు. కానుకల రూపంలో హుండీలో రూ.4.02 కోట్లు సమర్పించారు. టైంస్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. దర్శన టిక్కెట్లు లేని భక్తులకు 20 గంటల్లో దర్శనం లభిస్తోంది.

రైలు బండి.. దొంగల భయమండి



ఇళ్లు, విల్లాలపై పడి దోచుకుంటున్న దొంగలు ఇప్పుడు కొత్త రూటును ఎంచుకుంటున్నారు. ఇటీవల బంగారానికి భారీగా డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో ఏకంగా రైలు ప్రయాణికులనే టార్గెట్ చేస్తున్నారు. ముఖ్యంగా స్లీపర్ క్లాసుల్లోని ప్రయాణికులనే ఎంచుకుని చెలరేగిపోతున్నారు. సాంకేతిక పరిజ్ఞాన్ని చాకచక్యంగా సిగ్నల్ వ్యవస్థను వినియోగించుకొని ట్యాంపరింగ్ చేసి అడ్డదిడ్డంగా దోచేస్తున్నారు. సుదూర ప్రాంతాలకు వెళ్లే సామాన్య ప్రయాణికులను సైతం భయాందోళనకు గురిచేస్తున్నారు. వీరిని కట్టడి చేయడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనలు.. వాటి నివారణకు చేపట్టాల్సిన చర్యలపై 'సాక్షి' స్పెషల్ ఫోకస్..

సాక్షి ఫోకస్

రైళ్లలో రాత్రివేళ చెలరేగిపోతున్న దొంగలు

- బంగారు నగలే లక్ష్యంగా దోపిడీ
- సిగ్నల్ ట్యాంపరింగ్‌తో చోరీలు
- రెండు నెలల్లో మూడు ఘటనలు
- దర్యాప్తు చేస్తున్న రైల్వే పోలీసులు
- ప్రయాణికులు జాగ్రత్తలు పాటించాలంటున్న అధికారులు



చిత్తూరు కార్పొరేషన్: రైలు ప్రయాణమంటేనే ఉమ్మడి జిల్లాల ప్రజలు వణికిపోతున్నారు. ఇటీవల వరుసగా చోటుచేసుకుంటున్న ఘటనలు తలుచుకుని భయాందోళనకు గురవుతున్నారు. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా రైళ్లు లేకపోవడం.. కిక్కిరిసిన జనాల మధ్యన ప్రయాణం చేయాల్సి రావడంతో దొంగలకు వరంగా మారింది. ప్రయాణికుల సంఖ్యకు సరిపడా సిబ్బంది లేకపోవడంతో చోరీల నివారణ కష్టతరమవుతోంది. ఎక్కువగా రాత్రి 10.30 నుంచి వేకువజామున 3 గంటల లోపు దొంగతనాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రయాణికులు గాఢనిద్రలో ఉన్న సమయంలో దొంగలు దోపిడీకి పాల్పడుతున్నారు. కిటికీల వద్ద నగలు చోరీ చేసి పరారవుతున్నారు.

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జరిగిన ఘటనలు

- మే 2న రాత్రి 10.30 గంటలకు ముంగిలిపట్టు రైల్వేస్టేషన్ పరిధిలో హోమ్‌సిగ్నల్ వ్యవస్థ ట్యాంపరింగ్‌కు గురైంది. రెడ్‌లైట్ వెలుగుతుండడంతో రైలు ఆగిన తర్వాత కొందరు దుండగలు దొంగతనానికి పాల్పడ్డారు. ఇద్దరి ప్రయాణికుల మెడలో బంగారు గొలుసులు తీసుకొని పారిపోయారు.
- మే 14న వేకువజామున 2.30 గంటలకు అదే ముంగిలిపట్టు రైల్వేస్టేషన్ పరిధిలో మళ్లీ హోమ్‌సిగ్నల్ వ్యవస్థ ట్యాంపరింగ్ చేశారు. కొందరు రైలు బయట నుంచే బంగారు గొలుసులు దొంగలించారు.
- జూన్ 26 వేకువజామున 2.30 గంటలకు సిద్దంపల్లె రైల్వేస్టేషన్ పరిధిలో హోమ్ సిగ్నల్ వ్యవస్థ ట్యాంపరింగ్ గురవ్వడంతో రైలును ఆపేశారు. కొంతమంది ప్రయాణికుల మెడలోని బంగారు గొలుసులను తెంచుకొని వెళ్లారు. ఈ మూడు దొంగతనాల్లో 10 మంది మహిళల మెడల్లోని దాదాపు 120 గ్రాముల పైగా బంగారాన్ని కాజేశారు.

బంగారు నగలే లక్ష్యం

రైళ్లలో చిల్లర దొంగతనాలు పాత పద్ధతి. ఇప్పుడు దొంగలు రూట్ మార్చారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో బంగారాన్ని చాకచక్యంగా కొట్టేసేందుకు పూనుకుంటున్నారు. ఊర్లకు వెళ్లేటప్పుడు మహిళలు ఆభరణాలు ధరించుకువెళ్లడం అలవాటుగా మారిన నేపథ్యంలో దొంగలు వారినే టార్గెట్ చేస్తున్నారు. ఎక్కువగా రైలు కిటికీల నిద్రిస్తున్న మహిళల మెడల్లోని బంగారు గొలుసులను దోచుకెళ్తున్నారు. నిర్మానుష్య ప్రాంతాలు, రోడ్డుకు దగ్గర్లో ఉండే స్టేషన్లను ఎంపిక చేసుకుంటున్నారు. అక్కడ సిగ్నల్ ట్యాంపరింగ్ చేసి నిమిషాల్లో తమ పనికానిచ్చేస్తున్నారు.

మహారాష్ట్ర ముఠాగా అనుమానం

వరుస దొంగతనాల వెనుక మహారాష్ట్ర (పార్ధీ గ్యాంగ్) ముఠాకు చెందిన వారు ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ ముఠా ఆంధ్ర, తెలంగాణ, తమిళనాడు, రాజస్థాన్‌లలో నేరాలకు పాల్పడినట్లు అంచనా వేస్తున్నారు. వీరు 4–8 మంది దొంగతనానికి పాల్పడినట్లు భావిస్తున్నారు. చిత్తూరు రూరల్ మండలం, సిద్ధంపల్లె స్టేషన్ సమీపంలో జరిగిన ఘటనలో వేకువజామున 2.30 గంటలకు రైలు ఆగింది. దుండగలు రైలు వెలుపల ఒకరు వెనుక ఒకరు ఉన్నారు. ఒకరి భుజం పై మరొకరు కూర్చొని తెరిచిన కిటికీల్లో టార్చ్ వేస్తూ ఓ మహిళ మెడలో బంగారు గొలుసు తెంపారు. ఇలా ఎస్–7, 10 బోగిల్లో నలుగురి వద్ద 60 గ్రాముల వరకు బంగారం దోచుకున్నారు. రైలులో ఉండే బీట్ పోలీసులు విజిల్స్ వేసే లోపల దొంగలు తప్పించుకున్నారు. ఘటన జరిగిన అర గంటలో రైల్వే పోలీసులు చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు.

అరకొరగా ఎస్కార్ట్

జీఆర్‌పీ, ఆర్‌పీఎఫ్ పోలీసులు అరకొరగా ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ఉన్నట్లు వాదనలు వినిపిస్తున్నాయి. ఒక్కొక్క స్టేషన్ నుంచి ఇద్దరు బీట్ కానిస్టేబుళ్లు విధులు నిర్వహిస్తున్నారు. ఒక బీట్‌లో 3 నుంచి 4 రైళ్లను కవర్‌చేసే విధంగా డ్యూటీలు అమలు చేస్తున్నారు. వీరితో పాటు ఆర్‌పీఎఫ్ విభాగం నుంచి ఇద్దరు ఉంటారు. కనీసం ఒక బీట్‌కు నలుగురు జీఆర్పీ పోలీసులు, నలుగురు ఆర్పీఎఫ్ పోలీసులు వివిధ ఎక్స్‌ప్రెస్ రైళ్లను కవర్‌చేసే విధంగా ఉంటే భద్రత పటిష్టపరిచే విధంగా ఉంటుందని ప్రయాణికులు చెబుతున్నారు. ఆర్‌పీఎఫ్ విభాగానికి చెందిన వారి విధులు బలోపేతంగా లేవన్న విమర్శలున్నాయి. రైళ్లలో దోపిడీ దొంగలు చెలరేగిపోతున్నా జీఆర్పీ పోలీసులకు కాల్పివేత ఉత్తర్వులు అమలు కాలేదు. కొన్ని ప్రాంతాల్లో అర్ధరాత్రి ఒంటిగంట తర్వాత స్లీపర్‌క్లాస్‌లో ఎక్కడ సీట్లు ఖాళీగా ఉన్నాయో చూసుకుని నిద్రలోకి జారుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వెంకట్రాది ఎక్స్‌ప్రెస్ రైలులో కడప రైల్వేస్టేషన్ వరకు ఇద్దరు ఎస్కార్ట్‌గా వచ్చి కడపలో దిగుతున్నారు.

సిగ్నల్ ట్యాంపరింగ్‌తో దోపిడీ

ఏసీల కంటే స్లీపర్ క్లాస్‌లో చోరీలు ఎక్కువగా జరుగుతున్నట్లు పోలీసులు చెబుతున్నారు. సాధారణంగా రైల్వేస్టేషన్‌లో సిగ్నల్ వ్యవస్థ ఉంటుంది. ఇందులో రెడ్, గ్రీన్, ఆరెంజ్ రంగుల లైట్స్‌కు సంబంధించి బాక్స్‌లో మానిటరింగ్ వ్యవస్థ ఉంటుంది. స్టేషన్ టు స్టేషన్ (మిడ్ స్టేషన్) మధ్యలో ఉండే సిగ్నల్ మానిటరింగ్ వ్యవస్థలో రెడ్, గ్రీన్ లైట్స్ మాత్రమే ఉంటాయి. ఇందులో గ్రీన్ లైట్ వైర్‌ను దొంగలు తీసివేస్తున్నారు. ఆ సమయంలో సిగ్నల్ చూపితే రెడ్‌లైట్ మాత్రమే వెలుగుతుంది. ఆ సిస్టమ్‌ను కనుక్కొని దొంగల ముఠా దొంగతనానికి పాల్పడినట్లు తెలుస్తోంది.



కట్ చేసిన సిగ్నల్ వైర్

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

- ప్రయాణ సమయంలో ప్రయాణికులు ఒంటిపై ఎక్కువ బంగారు ఆభరణాలు ధరించడం మంచిది కాదు.
- ఆభరణాలు వేసుకున్నా బయటకు కనిపించకుండా చూసుకోవాలి.
- విలువైన వస్తువులు ఉన్న బ్యాగ్‌ను పక్కవారికి అప్పగించడం, రైల్లోనే వదిలేసి రైలు ఆగిన సమయంలో ప్లాట్‌ఫాం మీదకు వెళ్లడం వంటివి చేయరాదు.
- విలువైన వస్తువులు కవ్వర సంచుల్లో నిర్లక్ష్యంగా ఉంచి తీసుకెళ్లడం మంచిది కాదు.
- బ్యాగులు, సూట్ కేసులకు చైన్‌లాక్ సిస్టంను వేసుకోవాలి.
- అపరిచిత వ్యక్తులు ఇచ్చిన ఆహార పదార్థాలను తినరాదు.
- రాత్రి వేళల్లో ప్రయాణించే సమయంలో కిటికీలు మూసుకోవాలి.
- అనుమానాస్పద వ్యక్తులు తారసపడితే వెంటనే డయల్ 100, రైల్వే పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 1082 లేదా 139కు సమాచారం అందించాలి.

రెండు నెలల్లో మూడు రాబరీలు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో రెండు నెలల వ్యవధిలో మూడు రాబరీలు జరిగాయి. ఇందులో రెండు తిరుపతి జిల్లాలోని ముంగలిపట్టు వద్ద కాగా మరొకటి చిత్తూరు జిల్లా సిద్ధంపల్లె సమీపంలో చోటు చేసుకుంది. చిత్తూరులో ఇటువంటి దోపిడీ జరగడం ఇదే మొదటి సారి. కానీ ఈ దొంగతనాల్లో దాదాపు రూ.15 లక్షల విలువైన 120 గ్రాముల బంగారం దొంగతనం జరిగినట్లు సమాచారం. ఇటీవల చిత్తూరు రూరల్ పరిధిలో జరిగిన రాబరిపై పోలీసులు ప్రత్యేక బృందంగా విచారణ చేస్తున్నారు. ఘటనా స్థలంలో దొరికిన బ్యాగ్‌లను పరిశీలించి వేలిముద్రలు సేకరించారు. క్లూస్‌టీం, డాగ్ స్క్వాడ్, యాక్టివ్ క్రిమినల్స్ గురించి ఆరా తీస్తున్నారు.



వైర్ కట్ చేయడంతో పడిన రెడ్ లైట్ (ఫైల్)



సిద్ధంపల్లె వద్ద వివరాలు సేకరిస్తున్న రైల్వే పోలీసులు

గస్తీ ముమ్మరం

రైళ్లలో దొంగతనాల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశాం. వివిధ బృందాలు పలు ప్రాంతాల్లో తనిఖీలు చేస్తున్నాయి. త్వరలో నిందితులను పట్టుకుంటాం. రైళ్లలో ప్రయాణించే సమయంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి. వేసవి దృష్ట్యా రైళ్లలో గస్తీని ముమ్మరం చేశాం. నేరాలు జరగకుండా ప్రతి రైల్వే స్టేషన్‌లో పికెట్లు ఏర్పాటు చేశాం. పోలీసులు తీసుకుంటున్న చర్యలకు ప్రయాణికులు సహకరించాలి.

– హర్షిత, రైల్వే డీఎస్పీ, గుంతకల్లురేంజ్

న్యూస్‌రీల్

మెగా పేరెంట్స్ మీటింగ్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లా వ్యాప్తంగా 2025–26 సంవత్సరానికి గాను జూలైలో 2,444 ప్రభుత్వ పాఠశాలల్లో మెగా పేరెంట్స్ మీటింగ్ నిర్వహించనున్నట్టు జిల్లా సమగ్రశిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ వెంకటరమణ తెలిపారు. ఈ మేరకు శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జిల్లాలోని 2,444 పాఠశాలలకు కాంపోజిట్ గ్రాంట్‌లో 50 శాతం నిధులు రూ.2,68,82,500 విడుదల చేసినట్టు తెలిపారు.

జూలై 12 వరకు బడి బయట పిల్లల గుర్తింపు సర్వే

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో జూలై 12వ తేదీ వరకు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు, బడి బయట పిల్లల గుర్తింపునకు ఇంటింటి సర్వే నిర్వహించాలని ఏపీసీ తెలిపారు.

సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

చిత్తూరు కలెక్టరేట్ : త్వరలో జిల్లాకు విచ్చేయనున్న సీఎం చంద్రబాబునాయుడు పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టాలని కలెక్టర్ సుమిత్ కుమార్ గాంధీ ఆదేశించారు. ఈ మేరకు శనివారం క్షేత్రస్థాయి అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జూలై మొదటి వారంలో సీఎం పర్యటన ఉండే అవకాశం ఉందన్నారు. ప్రాథమిక సమాచారం మేరకు ముందస్తు ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. జారీ అయ్యే షెడ్యూల్ ప్రకారం సీఎం కుప్పంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలిస్తారన్నారు. పబ్లిక్ మీటింగ్‌లో పాల్గొంటారని చెప్పారు. శాంతిపురం, కుప్పం మండలాల ప్రధాన కేంద్రాల్లో పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. జేసీ విద్యాధరి, కడా పీడీ వికాస్ మర్మత్ పాల్గొన్నారు.

చంద్రబాబు మోసాల మేనిఫెస్టోని ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- వైఎస్సార్‌సీపీ మహిళా విభాగానికి సూచించిన పెద్దిరెడ్డి, భూమన



పెద్దిరెడ్డిని సత్కరిస్తున్న మెయిళ్ల గౌరీ, బొర్ర మాధవిరెడ్డి

తిరుపతి మంగళం : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అవి చేస్తాం, ఇవి చేస్తామంటూ మేనిఫెస్టో బాండ్లను ఇచ్చి మోసగించిన చంద్రబాబు మోసాలను వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం ప్రజల్లోకి తీసుకెళ్లాలని వైఎస్సార్‌సీపీ రీజనల్ కో–ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, వైఎస్సార్ సీపీ చిత్తూరు,తిరుపతి జిల్లాల అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి సూచించారు. తిరుపతి మారుతీనగర్‌లోని పెద్దిరెడ్డి నివాసంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర మహిళా విభాగం జోనల్ అధ్యక్షురాలు మెయిళ్ల గౌరీ, ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షురాలు బొర్ర మాధవిరెడ్డి తదితరులు శనివారం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, తిరుపతి పద్మావతిపురంలోని భూమన కరుణాకరరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి దుస్సాలువలు కప్పి పుష్పగుచ్ఛాలతో సత్కరించారు. పార్టీ అధ్యక్షులు వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు రీకాల్ చంద్రబాబు మేనిఫెస్టోని ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. చంద్రబాబు ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించడంలో మహిళా విభాగం కీలకంగా వ్యవహరించాలని సూచించారు. ఏడాది పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలలో ఒక్కటి కూడా అమలు చేయకపోయినా అన్నీ చేసేశామంటూ గొప్పలు చెప్పుకుంటున్నారని తెలిపారు. ప్రజలకు చంద్రబాబు చేసిందేమీ లేదన్న విషయాన్ని ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని సూచించారు. అలాగే రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులను పట్టించుకోకుండా, మహిళలకు రక్షణ కల్పించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైయిందన్న విషయాన్ని మహిళలకు తెలియజేయాలన్నారు.

అవినీతి కూటమి



శ్రీరంగరాజపురం: కూటమి ప్రభుత్వం అవినీతిని ప్రోత్సహిస్తోందని మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి ధ్వజమెత్తారు. శనివారం పుత్తూరులోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గంగాధరనెల్లూరు నియోజకవర్గం వ్యాప్తంగా ఎటువంటి అనుమతులు లేకుండా స్థానిక ఎమ్మెల్యే, అతని అనుచరులు ఇసుక, గ్రావెల్, గ్రానైట్‌ను దోచుకుంటున్నారన్నారు. ఇటీవల ఎమ్మెల్యే ప్రధాన అనుచరుడు హరీష్‌యాదవ్ ఒక క్వారీ యజమాని నుంచి రూ.50 లక్షలు వసూలు చేసిన ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యిందని గుర్తుచేశారు. పాలసముద్రం, శ్రీరంగరాజపురం మండలాల్లో గుట్టలను మాయం చేస్తున్నారని ఆరోపించారు.

సీబీఐ విచారణ చేపట్టాలి

ఎమ్మెల్యే థామస్ చేస్తున్న అవినీతిపై సీబీఐతో విచారణ చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. రైతులు గిట్టుబాటు ధర లేక అప్పుల బాధతో ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వంలో చలనం లేదని ధ్వజమెత్తారు. మామిడికి పరిశ్రమలు అందించే టోకన్లు సైతం బ్లాక్‌లో అధిక ధరలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు.

విలీనంపై రగడ



తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ పరశురాముడు

బైరెడ్డిపల్లె: తమ గ్రామంలోని పాఠశాలను విలీనం చేయడంపై మండలంలోని మిట్టపల్లె గ్రామస్తులు శనివారం పలమనేరు–కుప్పం జాతీయ రహదారిపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ తమ గ్రామంలో 1 నుంచి 5వ తరగతి వరకు 32 మంది విద్యార్థులు ఉన్నారన్నారు. అయితే ఇందులో 3, 4, 5 తరగతుల విద్యార్థులను కిలో మీటర్ దూరంలోని నాగిరెడ్డిపల్లె పాఠశాలలో విలీనం చేశారని చెప్పారు. ఉదయం, సాయంత్రం విద్యార్థులు వ్యవసాయపొలాల గుండా వెళ్లడానికి ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. 20 రోజులుగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లడం లేదన్నారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేదన్నారు. సుమారు 30 నిమిషాల పాటు జాతీయ రహదారిపై బైఠాయించడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. బైరెడ్డిపల్లె ఎస్‌ఐ పరశురాముడు ఘటనా స్థలానికి చేరుకుని తల్లిదండ్రులకు నచ్చజెప్పారు. ఎంపీడీఓ రాజేంద్రబాలాజీ, ఎంఈఓ సుబ్రమణ్యంకు వినతి పత్రం అందజేశారు.

UBS UNIQFIN BUSINESS SCHOOL
యునీక్‌ఫిన్ బిజినెస్ స్కూల్
మారతహళ్ళి, బెంగళూరు
ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్
6000 పైగా MNC's ప్లేస్‌మెంట్స్
MBA
(ఫైనాన్స్ & అనలిటిక్స్)
కాలవ్యవధి : 1 సం॥ (తరగతులు) + 1 సం॥ (ఇంటర్న్‌షిప్)/జాబ్
ఎవరు చేరవచ్చు?
- వర్కింగ్ ప్రొఫెషనల్స్
- గ్రాడ్యుయేట్స్ (B.Com/BBA/B.Sc/B.Tech) మొ॥
- సెమి క్వాలిఫైడ్ CA/CMA/ పోస్ట్ గ్రాడ్యుయేట్స్
ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకింగ్, ప్రైవేట్ ఈక్విటీ, హెడ్జ్ ఫండ్స్, మ్యూచువల్ ఫండ్స్, డేటా అనలిస్ట్ కోర్సులలో ప్రత్యేకత
పనిచేస్తూ MBA పూర్తిచేసేందుకు అవకాశం
ఫండ్ అకౌంటెంట్/ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్/డేటా అనలిస్ట్‌గా అవకాశం పొందుతారు
ఉద్యోగ అవకాశాలు
హైదరాబాద్, బెంగళూరు, చెన్నై మొ॥ ప్రాంతాలలో కల్పించబడును.
ఒక సం॥రానికి 5 నుండి 25 లక్షల సరాసరి వేతనం | 40 నుండి 80% వరకు వేతన పెరుగుదల
uniqfin.businessschool / CA మదన్ రెడ్డి
www.uniqfin.co.in 8050066310 9611263399

హార్థిక శుభాకాంక్షలు
Apollo HOSPITALS TOUCHING LIVES



Dr. Vijay Kishore Kond Reddy
DNB (Ortho), D.Ortho, MCh (Ortho),
FIA (Germany), FIAS (Australia), FIHA (Spain)
Head of the Department Orthopedic Surgery,
Apollo main Hospitals Chennai.
డా॥ విజయ్ కిషోర్ కొండ్రెడ్డి గారు
చెన్నై అపోలో మెయిన్ హాస్పిటల్ నందు ఆర్థో పెడిక్స్ హెడ్ ఆఫ్ ద డిపార్ట్‌మెంట్‌గా ప్రమోట్ అయి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా మా హృదయపూర్వక హార్థిక శుభాకాంక్షలు.. మీరు అంచలంచెలుగా ఎదుగుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మనసారా కోరుకుంటూ...
భార్య : శ్వేత విజయ్
అమ్మ: నీలవేణి - నాన్న: కె.వి. కపిలేశ్వరరెడ్డి, చంద్రగిరి

THE CHITTOOR DISTRICT CO-OPERATIVE CENTRAL BANK
CHITTOOR

AUDITED FINANCIAL RESULTS FOR THE YEAR ENDED 31st MARCH 2025
BALANCE SHEET FOR THE YEAR 2024-2025 (Amt in Rs.)

LIABILITIES	As on 31/03/2025	As on 31/03/2024
Capital	89,84,92,171.00	87,39,30,670.00
Reserves and Surplus	1,14,97,60,358.99	1,01,43,30,222.18
Deposits	9,98,84,34,739.85	9,32,14,44,193.01
Borrowings	19,46,37,28,477.00	11,75,27,52,743.00
Other liabilities and provisions	2,45,59,27,363.88	2,25,14,34,191.51
TOTAL	33,95,63,43,110.72	25,21,38,92,019.70
ASSETS		
Cash and balances with Reserve Bank of India	22,91,08,934.00	20,84,73,150.00
Balance with banks and money at call and short notice	6,21,67,97,402.35	2,12,11,51,415.48
Investments	2,54,43,97,000.00	2,35,23,28,500.00
Advances	24,36,50,71,161.01	20,02,25,45,000.30
Fixed Assets	14,80,00,948.69	13,97,77,867.94
Other Assets	45,29,67,664.67	36,96,16,085.98
TOTAL	33,95,63,43,110.72	25,21,38,92,019.70
Contingent Liabilities	7,51,06,582.03	6,19,95,978.80
PROFIT AND LOSS ACCOUNT FOR THE YEAR ENDED 31/03/2025 (Amt. in Rs)		
INCOME		
Interest earned	2,23,60,02,748.07	1,80,46,97,567.51
Other income	7,50,23,663.84	6,17,15,629.78
TOTAL	2,31,10,26,411.91	1,86,64,13,197.29
EXPENDITURE		
Interest expended	1,69,26,01,995.23	1,28,96,23,798.69
Operating expenses	39,24,63,230.68	40,13,54,311.76
Provisions and contingencies	13,24,54,392.16	3,63,36,382.86
TOTAL	2,21,75,19,618.07	1,72,73,14,493.31
PROFIT	9,35,06,793.84	13,90,98,703.98
Income Tax	4,25,00,000.00	4,25,00,000.00
TOTAL	5,10,06,793.84	9,65,98,703.98
APPROPRIATIONS		
Transfer to statutory reserves	2,55,03,396.93	4,82,99,351.99
Agrl. Credit stabilisation fund	0.00	1,42,470.00
Dividend equilisation fund	76,51,019.08	1,44,89,805.60
Education fund	0.00	60,000.00
Investment Fluctuation fund	51,00,679.38	96,59,870.40
Common good fund	51,00,679.38	96,59,870.40
Building Fund	25,50,339.69	48,29,935.20
Technology Development Fund	51,00,679.38	94,57,400.39

THE CHITTOOR DISTRICT CO-OPERATIVE CENTRAL BANK LTD., CHITTOOR

Disclosure in financial statements - NOTES TO ACOUNTS

1 **Regulatory Capital**

a) Composition of Regulatory Capital

(Amt in crores)

Sr. No.	Particulars	Current Year	Previous Year
i)	Common Equity Tier 1 capital (CET 1)* / Paid up share capital and reserves@ (net of deductions, if any)	195.43	180.08
ii)	Additional Tier 1 capital*/ Other Tier 1 capital@	-	-
iii)	Tier 1 capital (i + ii)	195.43	180.08
iv)	Tier 2 capital	37.77	31.01
v)	Total capital (Tier 1+Tier 2)	233.20	211.09
vi)	Total Risk Weighted Assets (RWAs)		
vii)	CET 1 Ratio (CET 1 as a percentage of RWAs)* / Paid-up share capital and reserves as percentage of RWAs	8.45	9.94
viii)	Tier 1 Ratio (Tier 1 capital as a percentage of RWAs)	8.45	9.94
ix)	Tier 2 Ratio (Tier 2 capital as a percentage of RWAs)	1.63	1.71
x)	Capital to Risk Weighted Assets Ratio (CRAR) (Total Capital as a percentage of RWAs)	10.08	11.65
xi)	Leverage Ratio*	-	-
	Percentage of the shareholding of		
xii)	a. Government of India	-	-
	b. State Government (Andhra Pradesh)	7.11	7.85
	c. Sponsor Bank	-	-
xiii)	Amount of paid-up equity capital raised during the year	-	-
xiv)	Amount of non-equity Tier 1 capital raised during the year, of which: Give list7 as per instrument type (perpetual non-cumulative preference shares, perpetual debt instruments, etc.). Commercial banks (excluding RRBs) shall also specify if the instruments are Basel II or Basel III compliant.	-	-
xv)	Amount of Tier 2 capital raised during the year, of which: Give list8 as per instrument type (perpetual non-cumulative preference shares, perpetual debt instruments, etc.). Commercial banks (excluding RRBs) shall also specify if the instruments are Basel II or Basel III compliant.	-	-

2 **INVESTMENTS**

a) (iii) Composition of Investment Portfolio

(Amt in crores)

	Investments in Current Year						Investments in Previous Year					
	Government Securities	Other Approved Securities	Shares	Bonds of PSUs	Others	Total Investments	Government Securities	Other Approved Securities	Shares	Bonds of PSUs	Others	Total Investments
Permanent												
Gross	178.24	-	-	-	-	178.24	178.30	-	-	-	-	178.30
Less: Provision for non-performing investments (NPI)	-	-	-	-	-	0.00	-	-	-	-	-	0.00
Net	178.24	-	0.00		-	178.24	178.30	-	0.00		-	178.30
Current												
Gross	-	-	-	-	-	0.00	-	-	-	-	-	0.00
Less: Provision for depreciation and NPI	-	-	-	-	-	0.00	-	-	-	-	-	0.00
Net	0	-	0	0	0	0	0	-	0	0	0	0.00
Total Investments	178.24	-	0.00	-	0	178.24	178.30	0.00	0.00	0.00	0.00	178.30
Less: Provision for non-performing investments	-	-	-	-	-	0.00	-	-	-	-	-	0.00
Less: Provision for depreciation and NPI	-	-	-	-	-	0.00	-	-	-	-	-	0.00
Net	178.24	-	0.00	-	0	178.24	178.30	-	0.00	-	0	178.30

b) *Sale and transfers to/from HTM category /Permanent category* -Nil

c) *Non – SLR investment portfolio*

i) Non-performing non-SLR investments Nil

ii) Issuer composition of non-SLR investments

(Amt in crores)

Sr. No.	Issuer	Amount		Extent of Private Placement		Extent of 'Below Investment Grade' Securities		Extent of 'Unrated' Securities		Extent of 'Unlisted' Securities	
		Current year	Previous year	Current year	Previous year	Current year	Previous year	Current year	Previous year	Current year	Previous year
a)	PSUs	-	-	-	-	-	-	-	-	-	-
b)	FIs	-	-	-	-	-	-	-	-	-	-
c)	Banks	-	-	-	-	-	-	-	-	-	-
e)	Private Corporates	-	-	-	-	-	-	-	-	-	-
e)	Subsidiaries/ Joint Ventures	-	-	-	-	-	-	-	-	-	-
f)	Others (Shares)	76.19	56.93	-	-	-	-	-	-	-	-
g)	Provision held towards depreciation	-	-	-	-	-	-	-	-	-	-
	Total *	76.19	56.93	0	0	0	0	0	0	0	0

d) Repo transactions (in face value terms) - Nil

e) Government Security Lending (GSL) transactions (in market value terms) - Nil

3 **Asset Quality**

a) *Classification of advances and provisions held as on 2024-2025*

(Amt in crores)

	Standard	Non-Performing				Total
	Total Standard Advances	Sub-standard	Doubtful	Loss	Total Non-Performing Advances	Total
Gross Standard Advances and NPAs						
Opening Balance	1931.67	25.95	44.63	0.00	70.58	2002.25
Add: Additions during the year					21.91	434.25
Less: Reductions during the year					0.00	0.00
Closing balance	2344.01	43.01	49.48	0.00	92.49	2436.50
Reductions in Gross NPAs due to:						
i) Upgradation					0.00	0.00
ii) Recoveries (excluding recoveries from upgraded accounts)					0.00	0.00
iii) Technical/ Prudential Write-offs					0.00	0.00
iv) Write-offs other than those under (iii) above					0.00	0.00
Provisions (excluding Floating Provisions)						
Opening balance of provisions held	7.15	4.22	36.28	0.00	40.50	47.65
Add: Fresh provisions made during the year					6.21	7.93
Less: Excess provision reversed/ Write-off loans					0.00	0.00
Closing balance of provisions held	8.87	7.36	39.35	0.00	46.71	55.58
Net NPAs						
Opening Balance		21.73	8.35	0.00	30.08	
Add: Fresh additions during the year					15.70	
Less: Reductions during the year					0.00	
Closing Balance		35.65	10.13	0.00	45.78	45.78
Floating Provisions						
Opening Balance						-
Add: Additional provisions made during the year						-
Less: Amount drawn down during the year						-
Closing balance of floating provisions						-
Technical write-offs and the recoveries made thereon						
Opening balance of Technical/ Prudential written-off accounts						-
Add: Technical/ Prudential write-offs during the year						-
Less: Recoveries made from previously technical/ prudential written-off accounts during the year						-
Closing balance						-

(Amt in crores)

Ratios (In Percent)	Current Year	Previous Year
Gross NPA to Gross Advances	3.80	3.53
Net NPA to Net Advances	1.92	1.53
Provision coverage ratio	80.22	108.20

b) Divergence in asset classification and provisioning Not Applicable

c) Disclosure of transfer of loan exposures - Nil

d) Fraud Accounts - Nil

e) Disclosure under Resolution Framework for COVID-19-related stress - Nil

4. *Derivatives*

a) Forward rate agreement/Interest rate swap - Nil

b) Exchange traded interest rate derivatives - Nil

c) Disclosures on risk exposure in derivatives - Nil

e) Credit default swaps - Nil

5. Disclosures relating to securitisation Not Applicable

6. Off balance sheet SPVs sponsored (which are required to be consolidated as per accounting norms) Not Applicable

7. *Transfers to Depositor Education and Awareness Fund (DEA Fund)*

(Amt in crores)

Particulars	Current Year	Previous Year
Opening balance of amounts transferred to DEA Fund	6.10	1.30
Add: Amounts transferred to DEA Fund during the year	1.42	4.80
Less: Amounts reimbursed by DEA Fund towards claims	0.01	0.00
Closing balance of amounts transferred to DEA Fund	7.51	6.10

The closing balance of the amount transferred to DEA Fund, as disclosed above, are also included under 'Schedule 12 - Contingent Liabilities - Other items for which the bank is contingently liable' or 'Contingent Liabilities - Others'

8. Disclosure of penalties imposed by the Reserve Bank of India NIL

9. *Other Disclosures*

a) *Business ratios*

Particulars	2024-25	2023-24
Interest income as % of average working funds	8.23	8.29
Non-interest income as % of average working funds	0.28	0.28
Cost of Deposits	6.51	6.68
Net Interest Margin	2.00	2.21
Operating profit as % of average working funds	0.34	0.64
Return on assets (%)	0.19	0.44
Business per employee (Deposit + Advances) (Rs. In crore)	15.16	12.54
Profit per employee (Rs. in crore)	0.04	0.06

b) *Bancassurance business*

The bank is not undertaking any kind of bancassurance business

c) *Marketing and distribution*

The bank is not doing any kind of marketing and distribution functions

d) *Disclosures regarding Priority Sector Lending Certificates (PSLCs)*

Not Applicable

e) *Provisions and contingencies*

(Amt in crores)

Provision debited to Profit and Loss Account	Current Year	Previous Year
i) Provisions for NPI	0.00	0.16
ii) Provision towards NPA	7.94	2.08
iii) Provision made towards Income tax	0.00	0.00
iv) Other Provisions and Contingencies		
a. Provision for overdue interest	5.31	0.00
b. Provision for sundry debtors	0.00	1.39
TOTAL	13.25	3.63

f) *Implementation of IFRS converged Indian Accounting Standards (IndAS)*

Not Applicable

g) *Payment of DICGC Insurance Premium*

(Amt in crores)

Particulars	Current Year	Previous Year
Payment of DICGC Insurance Premium	1.18	1.16
Arrears in payment of DICGC premium	0.00	0.00

h) Disclosure on amortisation of expenditure on account of enhancement in family pension of employees of banks – Not applicable

i) Disclosure of Letters of Comfort (LoCs) issued by banks - Nil

j) Portfolio-level information on the use of funds raised from green deposits - Nil

CA. K.S.Satheesh Babu	Dr. C.Sankara Babu	Smt. G. Vidyadhari
Chinta Krishna Rao & Co.,	Chief Executive Officer	Official Person in Charge/
Chartered Accountant		Joint Collector

జాండ్లవారిపల్లె సర్పంచ్ ఆత్మహత్య



నాగిరెడ్డికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (ఇన్‌సెట్) సర్పంచ్ నాగిరెడ్డి (ఫైల్)

రొంపిచెర్ల: రొంపిచెర్ల మండలం, జాండ్లవారిపల్లె పంచాయతీ సర్పంచ్ నాగిరెడ్డి (67) ఆత్మహత్యకు పాల్పడారు. ఈ మేరకు మృతుని కుమారుడు డీ.కిరణ్‌కుమార్‌రెడ్డి రొంపిచెర్ల పోలీసులకు శనివారం ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 24న సర్పంచ్ దేవులపల్లె నాగిరెడ్డి తన కారులో తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని అక్కడ పని ముగించుకుని ఇంటికి బయలుదేరారు. జాండ్లవారిపల్లె సమీపంలో వెళ్తుండగా ఫోన్ వచ్చింది. గ్రామానికి అర కిలో మీటరు దూరంలో కారు దిగేశారు. బుధవారం కూడా ఇంటికి రాలేదు. ఫోన్ స్విచ్ ఆఫ్ అని రావడంతో ఆందోళన చెందారు. శనివారం ఉదయం గ్రామానికి సమీపంలోని ఒట్టిగుట్ట దగ్గర వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన నాగిరెడ్డి శవాన్ని గుర్తించారు. తన తండ్రికి అప్పుడప్పుడు గుండె నొప్పి వస్తుందని, దాని బాధ భరించలేక ఆత్మహత్య చేసుకుని ఉంటాడని ఫిర్యాదులో పేర్కొన్నారు.

నాగిరెడ్డి మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటు

సర్పంచ్ దేవులపల్లె నాగిరెడ్డి మృతి వైఎస్సార్‌సీపీకి తీరని లోటని మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. మృతుడు నాగిరెడ్డి దహనక్రియలకు హాజరయ్యారు. నాగిరెడ్డి కుటుంబానికి తాను అండగా ఉంటానని తెలిపారు. ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తంరెడ్డి, జెడ్పీటీసీ రెడ్డీశ్వర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు కరీముల్లా, ప్రేమానందం, రవీంద్ర, సూర్యనారాయణరెడ్డి, యుగంధర్ రెడ్డి, కోటా వెంకటరమణ, లక్ష్మీప్రసాద్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, విజయశేఖర్ పాల్గొన్నారు.

జర్నలిస్టులపై కేసులు .. స్వేచ్ఛను హరించడమే



ఎస్పీతో మాట్లాడుతున్న ఏపీయూడబ్ల్యూజే నాయకులు

చిత్తూరు అర్బన్: పత్రికల్లో వార్తలు రాసినందుకు గాను జర్నలిస్టులపై కేసులు నమోదు చేయడం రాజ్యాంగం కల్పించిన భావ వ్యక్తీకరణ.. భావ ప్రకటన స్వేచ్ఛను హరించడమే అవుతుందని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే) జిల్లా అధ్యక్షులు ఎం.లోకనాథన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి కేఎం.అశోక్‌కుమార్ స్పష్టం చేశారు. జర్నలిస్టులపై ఏదైనా ఫిర్యాదుల వస్తే వాటిలో వాస్తవాలు విచారించి ఆపై పోలీసులు నిర్ణయం తీసుకోవాలని చిత్తూరు ఎస్పీ మణికంఠను కోరారు. కుప్పం నియోజకవర్గంలో ఓ వార్త రాసినందుకు గాను స్థానిక సాక్షి రిపోర్టర్ నాగరాజు పై టీడీపీ నేతలు ఫిర్యాదు చేయడం .. అక్కడి పోలీసులు కేసు నమోదు చేసిన విషయంపై ఏపీయూడబ్ల్యూజే నాయకులు చిత్తూరులోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మణికంఠ చందోలుతో చర్చించారు. జర్నలిస్టులను యాజమాన్యాలతో ముడి పెట్టొద్దని.. తమను పాత్రికేయులు గానే గుర్తించి.., హక్కులను రక్షించడానికి పోలీసు శాఖ చొరవ చూపాలని కోరారు. సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలు ప్రజలకు తెలియజేయాలని ఉద్దేశంతో పాత్రికేయులు పనిచేస్తున్నారని తెలిపారు. పాత్రికేయుల హక్కులు, కలం గౌరవాన్ని కాపాడాలని కోరారు. పాత్రికేయులపై జరుగుతున్న దాడులను నివారించడానికి కమిటీని సైతం రూపొందిస్తామని ఇటీవల కలెక్టర్ హామీ ఇచ్చిన విషయాన్ని ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై ఎస్పీ స్పందిస్తూ.. రాజ్యాంగం కల్పించిన భావవ్యక్తీకరణ స్వేచ్ఛకు పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా ఎప్పుడూ ఎవరిపైనా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఎస్పీ స్పష్టం చేశారు. పత్రికల్లో వార్త రాయడంతో పాటు వాటిని ఉద్దేశపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో ట్రోల్ చేయడం, వ్యక్తిగత దూషణలకు దిగారు అనే ఫిర్యాదు పైనే కేసు నమోదు చేయాల్సి వచ్చిందన్నారు. విచారణలో సంబంధిత రిపోర్టర్ ప్రమేయం లేదని తేలితే తదుపరి చర్యలు ఉండబోవని హామీ ఇచ్చారు. పాత్రికేయుల రక్షణ కోసం ఉన్న ప్రతి ఒక్క అంశాన్ని తాము కచ్చితంగా పాటిస్తామన్నారు. కలెక్టర్‌తో మాట్లాడి పాత్రికేయులపై దాడుల నివారణ కమిటీని సైతం ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్పీని కలిసిన వారిలో చిత్తూరు ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వెల్ఫేర్ అసిస్టెంట్ల బదిలీ

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని గ్రామ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్లకు మెసానికల్ మైదానం వద్ద ఉన్న అంబేడ్కర్ భవనంలో బదిలీల ప్రక్రియ నిర్వహించారు. ఐదేళ్లు పూర్తి చేసుకున్న వెల్ఫేర్ అసిస్టెంట్లు హాజరయ్యారు. ఆ శాఖ డీడీ విక్రమ్‌కుమార్‌రెడ్డి పర్యవేక్షణలో బదిలీల కౌన్సెలింగ్ ప్రక్రియ నిర్వహించారు. చిత్తూరు జిల్లా వ్యాప్తంగా 485 పోస్టులకు గాను 355 మంది హాజర య్యా రు. కౌన్సెలింగ్ ప్రక్రియలో సరైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో ఏఎస్‌డబ్ల్యావోను సరెండర్ చేస్తానంటూ సోషల్ వెల్ఫేర్ డీడీ ఆగ్రహం వ్యక్తం చేశారు.

WANTED IMMEDIATELY
Pre-primary,Primary& High school Teachers for a Reputed school in Mangalam, Tirupati.
8179467247



సాక్షి క్లాసిఫైడ్స్

Education

ADMISSIONS

■ 10th Pass / Inter Fail అయిన విద్యార్థులు Nursing, MLT (Lab Technician) కోర్సులు చేసుకునే అవకాశం. సంప్రదించండి: 82474 57565.

Real Estate

FLAT FOR SALE

■ తిరుపతి, మంగళంరోడ్‌లో RTOఆఫీసు దగ్గరలో,విష్ణుహోమ్స్ అపార్ట్‌మెంట్స్,ఫ్లాట్ నెం: 104, 3BHK ఫ్లాట్ అమ్మకానికి కలదు. కారు పార్కింగ్, ఈస్ట్ ఫేసింగ్. Ph: 8142084239

HOUSE FOR SALE

■ తిరుచానూరు అమ్మవారి గుడి దగ్గర R.K. వైష్ణవి నగర్ & నందనవనం లేఅవుట్ లో నిర్మించిన 16, 28, 32, 35, 45 అం. తూర్పు ముఖం ట్రిప్లెక్స్ ఇల్లు అమ్మబడును. 94414 44446.

■ తిరుపతి, రేణిగుంట రోడ్డులోని చంద్రశేఖరేంద్ర సరస్వతి మహాస్వామి మార్గ్ నందు 60 ఫీట్ రోడ్డు టు తిరుచానూరు హైవే రోడ్డుకు 72x72 ఈస్ట్‌ఫేస్‌ప్లాట్ అమ్మబడును.9949779977.

PLOT FOR SALE

■ అవిలాల పంచాయితీ ఆఫీస్ దగ్గర టెలిఫోన్ కాలనీలో (30x48) 40 అం.లు దక్షిణ ముఖం గల ప్లాటు అమ్మబడును. సంప్రదించండి సెల్: 8317588227.

■ ఎర్రచందనం మొక్కలతో సహా ఫైనల్ అప్రూవ్ కలిగిన ప్లాట్లు తిరుపతి IIT దగ్గరలో స్పాట్ రిజిస్ట్రేషన్, డైరెక్ట్ ఓనర్. సంప్ర: 9502774175, 7995992114.

■ తిరునిలయం అపార్ట్‌మెంట్, గణపతి నగర్, చిగురువాడ (ఉత్తరం), వేదాంతపురం, R.C. రోడ్, తిరుపతి, తూర్పు & పడమర ముఖం కలిగిన రెండు (No.101, 202), ఫ్లాట్స్, 1325 చ.పు అడుగుల 3 BHK ఫ్లాట్స్ అమ్మకమునకు కలవు. 95022 15403, 98480 54131.

■ నెల్లూరు సిటీ, బుజబుజ నెల్లూరు, ఇండ్లు, విద్యా సంస్థల సమీపంలో ప్రశాంతి లేఔట్‌లో ప్లాట్లు అమ్మబడును. Cont : 8790329447, 73825 27139.

■ పుత్తూరు, గోవిందపాళెం గ్రామములో NGO కాలనీ ఎక్స్‌టెన్షన్ (USM NAGAR)లో (1) Plot No: 41, South West Corner Plot-2114 SFT (2) Plot No: 20, South East Corner Plot 1732 SFT లుగా గల ఇంట్ల ప్లాట్లు అమ్మకమునకు కలవు. కొనదలచిన వారు Plot చూసి కొని నచ్చిన తరువాతనే వెయ్యగలరు. సెల్ 9849077896

SHOP FOR SALE

■ తిరుపతి, Shop No.5, EBSR Complex, అన్నమయ్య సర్కిల్‌లో Pizza Shop అమ్మబడును. వెంటనే సంప్రదించండి: 9494380201.

TOLET

■ తిరుపతి నేతాజీరోడ్డు 16-1-17 (కర్నాల వీధి)లో S.V.డిజిటల్ బిల్డింగ్ బాడుగకు ఇవ్వబడును. షాపులకు, ఫైనాన్స్ కంపెనీలకు, బ్యాంకులకు, ఆఫీసులకు అనుకూలం, పార్కింగ్ సౌకర్యం కలదు. సెల్లార్ (1133 Sqft) +G+2 (1792 Sqft each), 9704590289, 9394649797.

HEALTH CARE

CARDIOLOGY

■ డా।। సి.వెంకటరమణ, M.D, D.M (కార్డియాలజీ), ప్రముఖ గుండె వైద్య నిపుణులు, సంపూర్ణ గుండె చికిత్స, 2D ఇకో, చిన్నపిల్లల గుండె స్కానింగ్, ఆంజియోగ్రామ్, ఆంజియోప్లాస్టి, వెంటిలేటర్ సదుపాయం, APSPDCL, Govt. ఉద్యోగస్తులకు రీ ఇంబర్స్‌మెంట్ సౌకర్యం, గుండెకు సంబంధించిన ఏ సమస్యకైనా సంప్ర: వెంకటరమణ గుండె & మెటర్నిటీ హాస్పిటల్, రెడ్డి & రెడ్డి కాలని, తిరుపతి, ✆ 0877 - 2258183.

వాణిజ్యలైన్ల ప్రకటనకు రూ. 375/- ప్రతి ప్రకటనపై అదనపు లైనుకు రూ.:90/- G.S.T 5% అదనం CONTACT : 9440166091, 9951602970

CHEST PHYSICIAN

■ డా।।గండికోట గురుప్రసాద్,MD(చెస్ట్) ఊపిరితిత్తుల వ్యాధుల ప్రత్యేక నిపుణులు, ఉబ్బసము, న్యూమోనియా, టి.బి, చూడబడును. సంప్ర: శ్రీ సన్‌షైన్ హాస్పిటల్,K.T.రోడ్డు,తిరుపతి,సంప్రదించండి: 8099937393, 8099937392.

EYE CARE CENTRE

■ Dr.P.A.S.చలపతిరెడ్డి,MS(Oph). Dr. I.Thanusha M.S (Oph), సప్తగిరి ఐ కేర్ సెంటర్, TML Bypass Road, Tirupathi, కంటి వైద్యనిపుణులచే కంటి పరీక్షలు, ఆపరేషన్లు & జర్మన్ టెక్నాలజీతో పవర్ అద్దాలు వాడుతున్న వారికి లాసిక్ లేజర్ చికిత్స చేయబడును. (Govt. Emp'sకు ఫీజు రీ ఇంబర్స్‌మెంట్ ఇన్సూరెన్స్& (EHS), ఆరోగ్యశ్రీ, ✆ 2280488, 9849012366, Time: 9.30A.M-9.00 P.M.

NEUROLOGIST

■ డా।।M.సుధాకర్‌రావు, M.D (Gold Medalist) D.M. (Neurology) అన్ని రకముల మెదడు, వెన్నుపూస,నరముల జబ్బులు చూడబడును, సుధాకర్ న్యూరో క్యూర్, రెడ్డి & రెడ్డి కాలనీ, వెంకటరమణ హాస్పిటల్ ప్రక్కన,తిరుపతి, 0877-2250600,9949916060.

RHEUMATOLOGY

■ డా.పి.దామోదరం,MD,DM(NIMS)రుమటాలజిస్ట్-కీళ్ళవాతం నిపుణులు,శుభోదయ రుమటాలజీ సెంటర్,Opp. SBH Bank, జయనగర్, తిరుపతి, ✆ 9391344644, 9704582045.

MARRIAGE SERVICES

MARRIAGE CONSULTANCY

■ SWE / Doctors / Govt.Employees కి మరియు అన్ని కులాల వారికి సంబంధాలు కుదర్చబడును. నాగేంద్ర మ్యారేజ్ బ్యూరో (తిరుపతి, సూళ్లూరుపేట). సంప్ర: 90594 54803, 9966227507.

TOURS & TRAVELS

■ మహాలయ పక్షంలో నేపాల్ 6-9-25 తేది 12 రో।। టిక్కెట్ : 2500/-, దసర సెలవులలో రాజస్థాన్ 23-9-25 తేది 10 రో।। టిక్కెట్ : 20000/- రైలు, కె.వాసు. 9491340504.

Wanted

■ ప్రముఖ మాట్రిమోని ఆఫీస్‌కు ఏదైన Jobలో 3 సం.లు అనుభవం గల స్త్రీలు, PRO & టెలికాలర్స్ కావలెను. Quali : ఇంటర్ & డిగ్రీ, జీతం: 20వేల నుంచి. Age: 28 Years to 35 Years. తిరుపతి, సంప్రదించండి సెల్. 8019305930.

■ Wanted Full Time Primary (Hin, Eng. & Math), Part Time Higher (IIT Maths) & Tutors (Maths). Akshara School,NawabpetTpt, 9490027704

■ Wanted Full Time Primary (English & Maths) and Part Time (IIT Maths) Teachers and Tutors (Evening), St.Martin's School, Narayanapuram,TPT, 8500959340.

■ Wanted Marketing person's & Computer Operator or Freshers also eligible, Salary + TA, DA, Location Tirupati Contact: Pallavisree Enterprises Phone: 9100682451, 7997990819

■ Wanted Teachers LKG to10th all Subjects Fluency in English is must Spot Appointment, RTS Olympiad & IIT Foundation School, Mangalam,Tirupati,✆ 7893113557.

■ తిరుపతికి దగ్గరలోని పాఠశాలలో స్కూల్‌కి మ్యాథ్స్, ఫిజిక్స్ టీచర్స్ కావలెను. దూర ప్రాంతాల వారికి హాస్టల్ సౌకర్యం. ✆ 8008337562,9966667562.

■ ఉప్పరపల్లి చెక్‌పోస్ట్ 150 బైపాస్ Opp. నవాబ్ రెస్టారెంట్ అరుణాచల కేఫ్ నందు టీ మాస్టర్ లేదా అసిస్టెంట్ కావలెను. ✆ 9701136156.

■ చిత్తూరులో పనిచేయుటకు వంట మనిషి కావలెను. వసతి సౌకర్యము కల్పించబడును. జీతం అనుభవాన్ని బట్టి జీతం ఇవ్వబడుతుంది. ✆ 91331 88033.

■ చిత్తూరులో క్యాంటీన్‌కు ఆటో, కారు డ్రైవర్లు, మేనేజర్, సూపర్‌వైజర్, కంప్యూటర్ ఆపరేటర్లు, వంట మాస్టర్లు కావలెను. పార్ట్‌టైం, మహిళలకు అవకాశం. ✆ 63036 94509.

■ Wanted Pre-Primary and Primary Teachers. Contact: Baba Vidyaniketan, Bairagipatteda, Tirupati, Cell: 98662 32640.

■ లేడీ కంప్యూటర్ ఆపరేటర్ (Photoshop) & మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కావలెను. అవిలాల, తిరుపతి, Cell: 91826 68175, 98851 75194.

■ Tirupati Real Estate Office Staff M/F Salary+Incentives Marketing Managers 20K+10K, Marketing Executives 15K+10K, Digital Marketing 15K+10K, Tele Callers 10K+10K PA 20K.7989382280.

■ Wanted for pre-primary, primary Teachers depend upon skills, Salary Above 25K, Contact Cell: 7731809480

■ ప్రముఖ, ప్రసిద్ధిగాంచిన కంపెనీలో Team leaders గా చిత్తూరు, తిరుపతి, మదనపల్లిలో పనిచేయుటకు M/F కావలెను. Part/Full Time Qual: Degree, MBA, MCA etc. Cell: 9440351657

■ Wanted Teachers for Lower Classes all Subjects including Tamil Experience 5 Years. Contact Cell: 99660 52499, 88012 77691.

■ గూడూరు Phone Pay Company నందు పని చేయుటకు యువకులు కావలయును. అర్హత: 10th, శాలరి: 18,000/-, సంప్రదించండి సెల్: 9849141777.

■ రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP NO-1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషంట్ల సేవకు, ఇంటి/వంట పని, బేబీ కేర్ కొరకు M/F వర్కర్లు కావలెను. భో + వ + జీ 16-18 వేలు. ఏజెంట్ల కమీషన్ 5000/- ✆ 96032 03355, 92814 52843

■ తిరుపతి విధి మహల్ రోడ్డు జీమ్ ఎక్విప్మెంట్ షోరూమ్ నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్ క్వాలిఫికేషన్ ఇంటర్/డిగ్రీ, సర్వీస్ టెక్నీషియన్ డిప్లమా/ఐ.టి.ఐ. ✆ 9989033307.

■ ప్రముఖ మ్యారేజ్ బ్యూరోలో పనిచేయుటకు తమిళ్ చదవటం మరియు కంప్యూటర్స్ నాలెడ్జి వున్న స్త్రీ/పు. సంప్ర: 18 నుండి 35 లోపు. S.V. మ్యారేజ్‌లింక్స్, తిరుపతి, ✆ 8317509381, జీతం: 6వేల నుండి 9వేల వరకు.

■ Wanted Car Driver. Wanted Personal Car Driver కారుకి డ్రైవర్ కావలెను. Cell: 98487 51666, 77024 61959.

■ కేర్ టేకర్స్, నర్సులు కావలెను. VJAలో ప్రముఖ హోమ్‌కేర్ సర్వీసెస్‌లో ఇంటివద్దనే వుండి పెద్ద వారిని చూసుకొనుటకు అనుభవంగల వర్కర్స్, మంచిజీతం ✆ 99121 15559, 91608 35559

■ మండలాలు జిల్లాలో తక్కువ పెట్టుబడి, అధిక రాబడితో వ్యాపారం. శిక్షణ, మార్కెటింగ్ మద్దతు యువత, మహిళలు, Retd. గృహిణిలు. ఫోన్: 8892279899

■ కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్ళని చూసుకోవడానికి స్త్రీలు / పురుషులు, ఆయా, నర్సులు, వంటవారు, RMP&డాక్టర్స్ కావలెను. జీ:15 వేలు -40వేలు,ప్రీరూం+భోజనం.Hyd.8317512135





గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారుల తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.